గ్రామ పంచాయతీ కార్మికుల అరెస్టుకు నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులు

మఠంపల్లి, డిసెంబర్ 18 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఉద్యమిస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండల గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నెలవారీ జీతాలు సక్రమంగా ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో ఆపలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సయ్యద్ రన్‌మియా, గ్రామ పంచాయతీ కార్మికులు భూక్య సైదానాయక్, మామిడి అంజయ్య, వీరస్వామి, ధరావత్ మోతీలాల్, మైసయ్య తదితరులున్నారు.

విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించుకోవాలి : ఎంఈఓ

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 18 : విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భాల భవన్‌లో బయోలాజికల్ సైన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టును ఆయన ప్రారంభించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిలకర శ్రీనివాస్, నాగరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రకు ఇమాంపేట కేజీబీవీ విద్యార్థులు

విహార యాత్రకు బస్సులో వెళ్తున్న ఇమాంపేట కేజీబీవీ విద్యార్థులు

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 18 : మండల పరిధిలోని ఇమాంపేట గ్రామ సమీపంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విజ్ఞాన, విహార యాత్రకు బయల్దేరారు. ఈ సందర్భంగా యాత్రలో భాగంగా రామప్ప దేవాలయం, లక్కవరం, భద్రకాళీ ఆలయం, వేయి స్తంభాల గుడిని విద్యార్థులు సందర్శించనున్నారు. నాలుగు బస్సుల్లో యాత్రకు వెళ్లిన 200 మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు స్నాక్స్, టిఫిన్లు, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఉపాధి హామీ పనులను గుర్తించాలి : డీఆర్డీఓ అప్పారావు

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఓ అప్పారావు

తుంగతుర్తి, డిసెంబర్ 18 : ఉపాధి హామీ పథకం కింద 2025-26ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టనున్న పనులను గుర్తించాలని డీఆర్డీఓ అప్పారావు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్దేశించిన గ్రామాల్లో యాక్షన్ ప్లాన్, ఐదు నెలల ప్రణాళిక, గ్రౌండింగ్ నర్సరీలు, తాటి, ఈత విత్తనాల సేకరణ పనులు గుర్తించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓలు, ఏపీఓలు, టీఏలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లు పరిశీలన

మండలంలోని పీర్యతండాలో ఇసుక రీచ్‌ల ఏర్పాటు కోసం పరిశీలిస్తున్న అధికారులు

మద్దిరాల, డిసెంబర్ 18 : మండలంలోని పాలేరు వాగు ప్రవహించే గ్రామాలైన ముకుందాపురం, జి.కొత్తపల్లి, పీర్యాతండా గ్రామాల్లో ఇసుక లభించే చోట్లను జిల్లా భూగర్భ జలవనరులు, మైనింగ్, మండల రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. తాసీల్దార్ అమీన్‌సింగ్ మాట్లాడుతూ మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ఇసుక రీచ్‌లు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఇసుక రీచ్‌లకు అనువైన ప్రాంతాలు లేవని భూగర్భ జలవనరులు, మైనింగ్ శాఖ అధికారులు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు.

సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి : సీఐ

వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి

నాగారం, డిసెంబర్ 18 : వ్యాపారస్తులు తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని సీఐ రఘువీర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నాగారం బంగ్లా గ్రామంలో రెండ్రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో అప్రమత్తమైన పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంక్ యజమానులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలకు బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, కానిస్టేబుళ్లు ఎల్లయ్యగౌడ్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలి : పీడీఎస్‌యూ

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 18 : విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు కారణమవుతున్న నారాయణ విద్యాసంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్, నవీన్, పవన్, వినయ్, ప్రవీణ్, విజయ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఉద్యోగ అవకాశం

★ మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో పనిచేయుటకు MBA పూర్తి చేసిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : 9396610312

నటినటులు కావలెను

షార్ట్ ఫిలిమ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటినటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర:।।9010012948.

NLG-339880

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	తుంగతుర్తి : 9182777638

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాల్ : ఘాసిరాం తండాలో మహిళతో మాట్లాడుతున్న కలెక్టర్

గుర్రంపోడ్/కొండమల్లేపల్లి, డిసెంబర్ 18: ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను త్వరంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గుర్రంపోడు మండలంలోని జిన్నాయిచింత గ్రామంలో, కొండమల్లేపల్లి మండంలోని గుర్రపుతండాలో నిర్వహిస్తున్న సర్వేను బుధవారం ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. జిన్నాయి చింత గ్రామంలో దరఖాస్తు దారుల ఇండ్లకు వెళ్లి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి స్వీటీ, ఎంపీడీఓ మంజులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు అప్లోడ్ చేసిన తర్వాతే యాప్‌లో సబ్మిట్ చేయాలని, లేకపోతే ఇబ్బందులు తలెత్తుతాయని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో దరఖాస్తుదారులు సర్వే బృందానికి అందుబాటులో ఉండాలని సూచించారు. ఆమె వెంట దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ బాల రాజరెడ్డి, ఎంపీఓ పద్మ ఉన్నారు.

ఎంపీడీఓకు షోకాజ్ నోటీసు

మాల్ : ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించడం, కింది స్థాయి సిబ్బందికి యాప్‌లో వివరాల నమోదుపై అవగాహన కల్పించక పోవడంతో చింతపల్లి ఎంపీడీఓ సుజాతకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి షోకాజ్ నోటీసు జారీ చేశారు. బుధవారం మండలంలోని ఘాసిరాం తండా, నసర్లపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను ఆమె పరిశీలించారు. సమస్యలుంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.

మాతా శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చి బిద్దాలి

నల్లగొండ రూరల్ : మాతా శిశు మరణాలు లేని జిల్లాగా నల్లగొండను తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో వైద్యుల ప్రెస్క్రిప్షన్ లేకుండానే కొన్ని మెడికల్ షాపులు, ఆస్పత్రుల్లో అబార్షన్ కిట్లు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమ్మె ఉధృతం

అధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామగిరి, డిసెంబర్ 18: తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలని చేస్తున్న ఆందోళన జిల్లా వ్యాప్తంగాబుధవారం 5వ రోజు కొనసాగింది. ప్రొగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీశ్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ దశవారీగా నిరసన దీక్ష ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కనగల్ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన సైదులు

శాలిగౌరారం, డిసెంబర్ 18 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను బుధవారం మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దేవరకొండ సైదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

21న హాలియాలో జూనియర్ కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

హాలియా, డిసెంబర్ 18 : జూనియర్ కబడ్డీ బాలబాలికల జిల్లాస్థాయి జట్ల ఎంపిక ఈ నెల 21న హాలియాలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, కర్తయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 సంవత్సరాల లోపు వయస్సు, బాలికలు 65 కేజీలు, బాలురు 75 కేజీల లోపు బరువు కలిగి ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. బాలికల జట్టు ఎంపిక పోటీలు మధ్యాహ్నం 2 గంటలకు హాలియాలోని శ్లోకా స్కూల్‌లో, బాలుర జట్టు ఎంపిక ఇబ్రహింపేట గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు టెన్త్ క్లాస్ మెమో, ఆధార్‌కార్డులో పాటు మ్యాట్ షూతో రావాలని సూచించారు.

ట్రాక్టర్ దగ్ధం

చిట్యాల, డిసెంబర్ 18 : మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన శవగోని భరతయ్య మంగళవారం రాత్రి తన ట్రాక్టర్‌ను వ్యవసాయ బావి వద్ద నిలిపి ఉంచాడు. తెల్లవారు జామున వెళ్లి చూసే సరికి ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయి కనిపించింది. ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా తగులబెట్టారా అనేది తేలాల్సి ఉంది. బుధవారం భరతయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు.

రోగులకు పండ్లు పంపిణీ

నకిరేకల్, డిసెంబర్ 18 : నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే మూసపాటి కమలమ్మ వర్ధంతి సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు కమలమ్మ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీవీవీ నియోజకవర్గ అధ్యక్షుడు బొల్లం సత్తయ్య, మహిళా అధ్యక్షురాలు ఏర్పుల రేణుక, పట్టణాధ్యక్షుడు ఏశబోయిన పాండు, గంగాభవానీ గుడి చైర్మన్ ఏశబోయిన వెంకటేశం, సభ్యులు పాల్గొన్నారు.

సైన్‌బోర్డు తొలగించిన వారిపై కేసు

మిర్యాలగూడ, డిసెంబర్ 18: పట్టణంలోని తాళ్లగడ్డ శివారులో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని తెలిసి సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ ఆ స్థలంలో సైన్‌బోర్డు ఏర్పాటు చేశారని, దానిని గుర్తు తెలియని వ్యక్తులు తొలగించినట్లు వన్‌టౌన్ ఎస్ఐ సుధీర్ తెలిపారు. తాసీల్దార్ హరి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కేజీబీవీ ఎదుట ధర్నా

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 18: కేజీబీవీ విద్యార్థినులకు పాఠాలు చెప్పేవారు లేక విద్యార్థినుల సమయం వృథా అవుతున్నదని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరె రమేశ్ మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుండగా కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొంటున్నట్లు చెప్పారు. దాంతో పిల్లలకు పాఠాలు చెప్పేవారే లేరని, ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు తరగతులు సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

డీఈఓ పరీక్షలు షురూ

రామగిరి, డిసెంబర్ 18: డీఈఓ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పేపర్-1 పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈఓ భిక్షపతి తెలిపారు.

రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

● సబ్‌కలెక్టర్‌కు రైతుసంఘం వినతి

సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, డిసెంబర్ 18: రాష్ట్ర ప్రభుత్వం వానకాలం, యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ అందరికీ అందలేదని, ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, సీఐటీయూ నాయకుడు మల్లు గౌతంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్18 : హత్య కేసులో నిదితుడిపై నేరం రుజువు కావడంతో యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ బుధవారం మిర్యాలగూడ జిల్లా ఐదవ అదనపు సెషన్స్ జడ్జి జి. వేణు తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే.. మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలో ఆగస్టు 18, 2018లో వ్యవసాయ భూమి బాట విషయంలో గ్రామానికి చెందిన వీరమల్ల లక్ష్మమ్మ, వీరమల్ల సైదులు మధ్య వివాదం నెలకొంది. సైదులు ట్రాక్టర్‌తో భూమి చదును చేస్తుండగా అడ్డుకునేందుకు వెళ్లిన లక్ష్మమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడిన లక్ష్మమ్మ మృతి చెందింది. లక్ష్మమ్మ మనుమడు సిరిమల్ల వెంకటకృష్ణ ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ రమేశ్ బాబు, రూరల్ ఎస్ఐ సైదాబాబు కేసు నమోదు చేసి కోర్టుకు సమర్పించారు. కేసు విచారించిన జడ్జి నిందితుడు వీరమల్ల సైదులుపై నేరం రుజువు కావడంతో అతడికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితుడు జరిమానా చెల్లించకుంటే మరో ఆరు నెలల పాటు జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.

ప్రజా సంపదను కొల్లగొడుతున్న ప్రధాని మోదీ

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 18 : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజా సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలులో అలసత్వం ప్రదర్శిస్తున్నదన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు పాల్గొన్నారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో వనిపాకల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల, డిసెంబర్ 18 : తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల నల్లగొండలో నిర్వహించిన జిల్లాస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని వనిపాకల జడ్పీహెచ్ఎస్ విద్యార్థి బక్కతట్ల మల్లేశ్ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాణాల శీనయ్యచారి తెలిపారు. మండల స్థాయి పోటీల్లో మల్లేశ్, మేడి హరిని, బర్రె ధనలక్ష్మి బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. బుధవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

తిప్పర్తి :నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

తిప్పర్తి, డిసెంబర్18: నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్ అన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను నిర్బంధించడం సరి కాదన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు కంచర్ల జానయ్య, నాయకులు మైనం మల్లయ్య, యాదయ్య, పీరయ్య, చంద్రయ్య, భిక్షం, పరశురాములు, జానకమ్మ, అర్జయ్య పాల్గొన్నారు.

దామరచర్ల : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాసమూర్తికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధనవాత్ ప్రకాశ్‌నాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

పోలీస్‌స్టేషన్‌లో మొక్క నాటుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

నడిగూడెం, డిసెంబర్ 18 : ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పోలీసులకు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. కొత్త వ్యక్తుల కదిలికలపై నిఘా ఉంచాలని, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా మెలగాలన్నారు. వారి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని సూచించారు. కేసులు, ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం స్టేషన్‌లో మొక్క నాటారు. ఆయన వెంట మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐ అజయ్‌కుమార్, డీసీఆర్‌బీ ఎస్ఐ యాకుబ్, ఎస్పీ సీసీ సందీప్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని నినాదాలు చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

ఇథనాల్ కంపెనీకి అనుమతులు రద్దు చేయాలి

● లేకపోతే ఆందోళనలు చేపడుతామని పలు గ్రామాల ప్రజల హెచ్చరిక

మోతె, డిసెంబర్ 18 : ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసే వరకూ పోరాటాలు చేస్తామని నాయకులు పిలుపునిచ్చారు. మోతె మండలం సర్వారం గ్రామంలో బుధవారం ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ గ్రామ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతె మండలం రావి పహాడ్‌లో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీ పనులు పూర్తయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం, కోటపహాడ్, మోతె మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్‌తండా, మేకలపాటి తండా, సిరికొండ గ్రామాలతోపాటు అనేక గిరిజన తండాలపై కాలుష్యం ప్రభావం ఉంటుందని తెలిపారు. ఈ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాస కోశ, చర్మ, గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురయ్యే ప్రమాద ఉందని చెప్పారు. దీని మూలంగా భవిష్యత్తులో 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదని, పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్‌లోకి వదిలితే భూగర్భ జలాలు కలుషితంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వం, కలెక్టర్ జోక్యం చేసుకొని ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 24 మందితో ఎన్ఎంకే ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మట్టిపల్లి సైదులు, నారబోయిన వెంకట్‌యాదవ్, ఆవుల నాగరాజు యాదవ్, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, కాకి సురేందర్‌రెడ్డి, కాంపాటి దిలీప్, కాకి నారాయణరెడ్డి, జంపాల స్వరాజ్యం, అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, పోడపంగి ముత్తయ్య, సర్వారం గ్రామ నాయకులు, వెంకటేశ్వర్‌రావు, మేకల గురుకిష్ణ, ఉప్పుల మధుసూదన్, పల్స మల్సూర్, వీరబోయిన లింగయాదవ్, మేకల రామన్న, బాలాజీనాయక్, నల్లాల శ్రీను, ఉప్పుల సందీప్ పాల్గొన్నారు.

కేవీకేలో వ